# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు


ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 290 పేజీలు - 6 మంగళవారం 10 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు

- విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లోకి వెళ్లకుండా వెసులుబాటు
- ఇన్‌స్టిట్యూట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- నాంపల్లిలో ఐఐహెచ్‌టీని వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:** తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం నాంపల్లిలో ఐఐహెచ్‌టీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్శిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టై ఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు.గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి వచ్చాక విడుదల చేశాం. బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు. మంచి డిజైన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం. బతుకమ్మ చీరలు ఆగిపోయాయని ఆలోంచాల్సిన అవసరం లేదు అని రేవంత్ రెడ్డి అన్నారు. నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. ' మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా ఎప్పుడు ముందు ఉంటా. కొడంగల్ నియోజక వర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నేతన్న కొండా

వివరాలు 2లో



## బీసీ కమిషన్ చైర్మన్‌గా నిరంజన్ బాధ్యతలు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:** బీసీ కమిషన్ చైర్మన్ గా కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ బాధ్యతలు తీసుకున్నారు. అలాగే సభ్యులుగా రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఖైరతాబాద్ లోని కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ పదవీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోపాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన, వీ హనుమంత రావు, బీసీ కమిషన్ అధికారులు హాజరయ్యారు. వీరిని మంత్రి తదితరులు అభినందిచారు.

## అసెంబ్లీ కమిటీల ఏర్పాటు

- పిఏసి చైర్మన్‌గా అరికపూడి గాంధీ
- స్పీకర్ నిర్ణయంపై మండిపడ్డ హరీష్ రావు

2లో

## సికింద్రాబాద్, చర్లపల్లి స్టేషన్ల అభివృద్ధి

రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు సహకరించండి

సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాశారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి టెర్మినల్.. రోడ్ల విస్తరణకు సహకారం అందించాలని కిషన్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు.చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవానికి మోడీ వస్తారు. వీలైనంత త్వరగా రోడ్లను పూర్తిచేయాలని కోరారు. కాగా, ఇటీవల తెలంగాణలో కేంద్ర రైల్వేశాఖ సహాయ రన్విత్ సింగ్ బిట్టు పర్యటించిన విషయం తెలిసిందే. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి టెర్మినల్.. రోడ్ల విస్తరణకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రూ.700కోట్ల వ్యయంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నిర్మాణ పనులు 2026 నాటికి పూర్తి చేయాలనేది లక్ష్యమని చెప్పారు.

## వారి ఎమ్మెల్యే పదవులు ఊడటం ఖాయం: కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:** పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్‌కు హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు.నాలుగు వారాల తర్వాత దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల ఎమ్మెల్యే పదవులు ఊడటం ఖామన్నారు. పార్టీ మారిన అన్ని నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవని, మొదటి నుంచి ఇదే విషయాన్ని చెబుతున్నామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అంటూనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. న్యాయస్థానాల్లో, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని కేటీఆర్ అన్నారు.

# బీమా పాలసీలపై జీఎస్టీ నిర్ణయం వాయిదా

- క్యాన్సర్ మందులపై జీఎస్టీ 5శాతానికి తగ్గింపు
- స్నాక్స్‌పై 18 శాతం నుంచి 12 శాతానికి కుదింపు
- జీఎస్టీ మండలి భేటీలో నిర్మలా సీతరామాన్ నిర్ణయం




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9:** జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వాయిదా పడింది. నవంబర్‌లో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం వెలువడనుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో భేటీ అయిన 54వ జీఎస్టీ మండలి.. ఈ అంశంపై మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే భేటీలో క్యాన్సర్ ఔషధాలపై, స్నాక్స్‌పై జీఎస్టీ తగ్గిస్తూ నిర్ణయం వెలువడింది. కౌన్సిల్ సమావేశం అనంతరం సమావేశం వివరాలను విలేకరుల సమావేశంలో మంత్రి వెల్లడించారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్న వేళ ఈ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే నిర్ణయం వెలువడుతుందని అందరూ ఆశించారు. దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మండలి.. మంత్రుల బృందానికి ఆ బాధ్యతను అప్పగిం చింది. బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలో జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందానికే ఈ బాధ్య తనూ కట్టబెట్టింది. కొంతమంది కొత్త సభ్యులు ఈ బృందంలో చేరతారని, అక్టోబర్ చివరి నాటికి నివేదిక సమర్పిస్తారని నిర్మలా సీతారామన్ తెలిపారు. దీనిపై నవంబర్‌లో జరిగే భేటీలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. క్యాన్సర్ ఔషధాలపై ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీ రేటును 5 శాతా నికి తగ్గిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. స్నాక్స్‌పై 18 శాతం నుంచి 12 శాతానికి జీఎస్టీని తగ్గిస్తున్నట్లు మంత్రి తెలిపారు. 2026 మార్చి తర్వాత జీఎస్టీ పరిహార సెస్సు కొనసాగించాలా? వద్దా? అనే అంశంపైనా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, ఆన్‌లైన్ గేమింగ్‌పై జీఎస్టీ అంశాలపైనా చర్చించినట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినోల స్థితిగతులను సమావేశంలో ప్రదర్శించామన్నారు. 'క్యాసినో ఆదాయం 30శాతం పెరిగింది. ఆరోగ్య బీమాపై మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదికను సమర్పిస్తుంది. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆరోగ్య బీమాపై జీఎస్టీని ఎత్తివేసే నిర్ణయం తీసుకోలేదు. ఆ నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేశాం. ఆరోగ్య బీమాపై రేటును అంచనా వేయడానికి జీఎస్టీ కౌన్సిల్ మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది. మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదిక అందిస్తుందని నిర్మలా వెల్లడించారు. తీర్థయాత్రల కోసం హెలికాప్టర్ సేవల నిర్వహణపై పన్ను ఐదు శాతానికి తగ్గించాలని కౌన్సిల్ నిర్ణయించింది. ఉత్తరాఖండ్ మంత్రి ప్రేమ్ చంద్ అగర్వాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. కేదార్‌నాథ్, బద్రీనాథ్ తదితర మతపరమైన తీర్థయాత్రలకు భక్తులను తీసుకెళ్లే హెలికాప్టర్ సేవలపై 18శాతం నుంచి 5శాతానికి పన్ను తగ్గించామన్నారు. వివిధ వర్గాల ప్రజలకు ఉపయోగపడేవిధంగా జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. దీంతోపాటు 2026 మార్చి తర్వాత జీఎస్టీ సెస్ కొనసాగింపుపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది.

## 11న తెలంగాణకు కేంద్ర బృందం.. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:**తెలంగాణలో అకాల వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం బృందాన్ని పంపనున్నది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సలహాదారు, కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ (ఆపరేషన్స్-కమ్యూనికేషన్స్) కర్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యులు ఉంటారు. కేంద్రం బుధవారం ఖమ్మం, మహబూ బాబాద్ జిల్లాలు సహా వరద కారణంగా ప్రభావితమైన ప్రాంతాల్లో బృందం పర్యటించనున్నారు. కేంద్ర బృందంలో కల్నల్ కేపీ సింగ్‌తో పాటుగా ఆర్థిక శాఖ, వ్యవసాయ శాఖ, రోడ్లు, రహదారుల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ విభాగాలకు చెందిన అధికారులు ఉంటారు. కేంద్రం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులు, అధికారులతో చర్చిస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి కేంద్ర బృందానికి నేతృత్వం వహిస్తున్న కల్నల్ కీర్తిప్రతాప్ సింగ్ మాట్లాడారు. ఆదివారం నాటి తన ఖమ్మం పర్యటనలో తెలుసుకున్న అంశాలను, బాధితుల ఆవేదన, క్షేత్రస్థాయి పరిస్థితులను వివరించారు.




## తడిచిన దస్త్రాలపై ఫిర్యాదుకు ప్రత్యేక ఏర్పాటు: పొంగులేటి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 09 :** వరదల కారణంగా ఇల్లు కూలిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. వరద పరిస్థితులపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. మృతులు కుటుంబాలకు రూ.5లక్షలతోపాటు ఇందిం´మ్మ ఇల్లు ఇస్తామన్నారు. తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సర్టిఫికెట్లు, దస్త్రాలు తడిచిన వారు ఆందోళన చెందొద్దని, అలాంటి దస్త్రాలపై ఫి ర్యాదు చేసేందుకుపీఎల్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.



# హైదరాబాద్ సిపిగా సీవీ ఆనంద్ మరోసారి పదవి బాధ్యతలు



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:** హైదరాబాద్ సీపీగా సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ సీపీగా ఆయన బాధ్యతలు చేపట్టడం రెండోసారి కావడం గమనార్హం. బాధ్యతల స్వీకరణ అనంతరం సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూహైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ ను మరింత మెరుగు పరుస్తామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది పోలీస్ డిపార్ట్మెంట్‌లో ఒక భాగమని పేర్కొన్నారు. ప్రజలతో ఫ్రెండ్లీగా పోలీస్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు.వినాయక నిమజ్జనం అనేది హైదరాబాద్‌లో కీలకమ న్నారు.వినాయక నిమజ్జనం అనేది ప్రశాంతంగా అయ్యేలా చర్యలు తీసుకుంటామ న్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది తాను ఇంకా ఫైల్ చూడలేదని సీవీ ఆనంద్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఒక్క సారి సమీక్ష నిర్వయిస్తామన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని విన్నానని సీవీ ఆనంద్ తెలిపారు. ట్రాఫిక్ సమస్యకు కూడా పరిష్కా రం చూపుతామన్నారు. హత్యలు, అత్యాచారాలు,లా అండ్ ఆర్డర్‌పై కఠినంగా వ్యవహరిస్తామని సీవీ ఆనంద్ పేర్కొ న్నారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్ హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా నియామకం కావడం ఇదేమీ తొలిసారి కాదు. సరిగ్గా ఏడాది క్రితం వరకూ ఆనంద్ హైదరాబాద్ సీపీగానే ఉండేవారు.2021 డిసెంబర్ నుంచి 2023 అక్టోబర్ వరకూ హైదరాబాద్ సీపీగా పని చేశారు. తెలంగాణ కేడర్‌కు చెందిన సీవీ ఆనంద్ 2017లో అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుగా పదోన్నతి ఆయన కేంద్ర సర్వీసులకు వెళ్లారు. అనంతరం 2021 లో తిరిగి తెలంగాణకు చేరుకున్నారు. ఆయనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 ఆగస్టులో డీజీపీ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2023 ఎన్నికల సమయంలో ఆయనను సీపీ పదవి నుంచి తప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత ఆనంద్‌కు ఏసీబీ డీజీగా బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం తిరిగి హైదరాబాద్ సీపీగా సీవీ ఆనంద్ నియమితుల య్యారు..

## సీఎం రేవంత్ రెడ్డితో 16వ ఆర్థిక సంఘం భేటీ



**తొలిఅక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:** తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజులపాటు 16వ ఆర్థిక సంఘం బృందం పర్యటిం చనుంది. సీఎం ఆర్థిక మంత్రితో ఫైనాన్స్ కమిషన్ సభ్యులు భేటీకానున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన నిధుల పెంపు విషయంలో ప్రణాళికలు సిద్ధం చేసింది.తెలంగాణ ప్రభుత్వంజనాభా ప్రాతిపదికన కాకుండా అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని నిధులు కేటాయించాలని ప్రభుత్వం కోరనుంది. వర్షాలు, కరువులు వచ్చినప్పుడు జాతీయ విపత్తుల నిధులను పెంచాలని ఆర్థిక సంఘాన్ని విజ్ఞప్త చేయాలని నిర్ణయం తీసుకుంది. మంగళవారం రోజు మధ్యాహ్నం 12:30కు ఆర్థిక సంఘం బృందం ప్రెస్ మీట్ నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడించనున్నారని తెలిపారు.

## ట్యాపింగ్ భుజంగరావుపై మరో కేసు

**తొలిఅక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ అదనపు ఎస్పీ భుజంగరావుపై మరో కేసు నమోదైంది. కూకట్‌పల్లిలోని ఓ భూమి వివాదంలో కలుగజేసుకున్నారని భుజంగరావుపై ఆరోపణలున్నాయి. కూకట్‌పల్లి ఏసీపీగా ఉన్నప్పుడు తమని బెదిరించారని ఆయనపై కొందరు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిసి ఫిర్యాదు చేశారు. సీపీ ఆదేశాలతో ఈవోడబ్ల్యూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపడతామని చెప్పారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన సిపి ఆనంద్



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:** హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన సివి ఆనంద్ సిఎం రేవంత్ రెడ్డిని సోమవారం కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కలిశారు. బాధ్యతలు తీసుకునేముందు కలియడం విశేషం. ఇటీవలే ఆయన కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇంతకాలం ఎసిబి డిజిగా ఉన్నారు. గతంలోనూ హైదరాబాద్ సిపిగా పని చేశారు.

## నాగార్జున సాగర్‌కు వరద ఉధృతి.. 24 గేట్లు ఓపెన్

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:** నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతుంది. భారీగా వరద కొనసాగుతుండటంతో అధికారులు.. ప్రాజెక్టు 24 గేట్లు ఓపెన్ చేశారు. ఇందులో 20 గేట్లు 5 అడుగులు, 4 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటి విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయంలోకి ఇన్ ఫ్లో 2,59,730 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో 2,59,730 క్యూసెక్కులుగా ఉంది.కాగా.. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతుంది. దీంతో అధికారులు 7 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటి విడుదల చేశారు. దీంతో నాగార్జున సాగర్ జలశయానికి భారీ వరద వచ్చి చేరుతుంది. ఇక, శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది



## బిఆర్ఎస్‌కు హ్యాండ్ ఇచ్చిన మరో నాయకుడు



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:** హైదరాబాద్ మహానగరంలో గులాబీ పార్టీకి మరో షాక్ తగిలింది. ఇప్పటికే హైదరాబాద్ మహానగరంలో గెలిచిన గులాబీ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. మరికొంతమంది నేతలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారని సమాచారం. ఈ నేపథ్యంలో కేసీఆర్ కు మరో ఎదురు దెబ్బతగల నుంది,హైదరాబాద్ గులాబీ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆదివారం సాయంత్రం పార్టీకి రాజీనామా చేసినట్టు తెలిసింది. అలాగే ఆయనకు ఇచ్చిన పదవులను కూడా తిరస్కరించారు.గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఈ మేరకు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అలాగే గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు రాజీనామా లేఖను పంపించడం జరిగింది. గులాబీ పార్టీకి రాజీనామా చేసిన గడ్డం శ్రీనివాస్ యాద వ్ ఏ పార్టీలో చేరుతారు అనే దానిపైన ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. ఇది ఇలా ఉండగా మొన్నటి లోక్సభ ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి గులాబీ పార్టీ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ పోటీ చేసి ఓడిపోయారు.

## అక్రమ నిర్మాణాలకు అనుమతులపై కేసులు

**- అధికారుల ముందస్తు బెయిల్ ప్రయత్నాలు**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:** అక్రమ నిర్మాణాల అనుమతులకు సంబంధించి పలువురు ప్రభుత్వ అధికారులపై సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇటీవల ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత సందర్భంగా ఈ అక్రమ అనుమతుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హైడ్రా ఫిర్యాదు మేరకు అధికారులపై సైబరాబాద్ ఆర్థిక విభాగం పోలీసులు కేసులు నమోదు చేశారు. చందానగర్, బాచుపల్లిలోని ప్రభుత్వ ఉద్యోగులపై ఈమేరకు చర్యలు తీసుకున్నారు. మరోవైపు కేసుల నమోదుతో ప్రభుత్వ అధికారులు తాజాగా ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, లాండ్ అండ్ రికార్డ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్ఎండీఏ అసిస్టెంట్ ఎలానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ముందస్తు బెయిల్‌కు పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈక్రమంలో ప్రభుత్వ అధికారులకు బెయిల్ ఇవ్వొద్దంటూ కోర్టును ఆర్థిక విభాగం పోలీసులు కోరారు.

## అసెంబ్లీ కమిటీల ఏర్పాటు

**- పిఎసి చైర్మన్‌గా అరికపూడి గాంధీ**

**- స్పీకర్ నిర్ణయంపై మండిపడ్డ హరీష్ రావు**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్9:** శాసనసభకు సంబంధించి మూడు కమిటీలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం ప్రకటించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పిఎసి చైర్మన్ గా అరికెపూడి గాంధీ, ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్‌గా(అంచనాల కమిటీ) పద్మావతిరెడ్డి, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా శంకరయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా షాద్ నగర్ ఎమ్మెల్యే కే శంకరయ్యని నియమించారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను తెలంగాణ శాసనసభ మొత్తంగా 3 ఆర్థిక కమిటీలను ఏర్పాటు చేసింది. అన్ని కమిటీల్లోనూ మొత్తం 12 మంది చొప్పున సభ్యులు ఉండనున్నారు. ప్రతిపక్ష పార్టీ నేతకు పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఆ పదవి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అరికెపూడి గాంధీకి ఆ పదవి కట్టబెట్టడం హాస్యాస్పదమన్నారు. అయితే.. పీఏసీ పదవి కోసం బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్ నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అధికార పార్టీ నేతను పీఏసీ చైర్మన్‌గా నియమించిందని హరీష్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ ఇవ్వడం దారుణం. పీఏసీ చైర్మన్ విషయంలో ప్రభుత్వ చర్య అప్రజాస్వామికం. నిత్యం రాజ్యాంగం చేతిలో పట్టుకునే రాహుల్ గాంధీ దీనిపై సమాధానం చెప్పాలి. కేంద్రంలో పీఏసీ చైర్మన్ పదవి ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి వేముల, గంగుల కమలాకర్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామ్ రావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ నియామకం అయ్యారు.




## తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మణ్ బాపూజీ వారసులు. త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు. పదవిని తృణప్రాయంగా త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. కేసీఆర్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడ ఇచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని వర్చువల్‌గా ప్రారంభించారు. లలిత కళాతోరణంలో ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవం నిర్వహించారు. చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని చెప్పారు. కానీ కొంత మంది రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలు, ఉపఎన్నికలు తెచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకొంటున్నారని విమర్శించారు. గజ్వేల్‌లో ఫాంహౌస్‌లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు తేడా గమనించాలన్నారు. ఉప ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లతో బాగుపడిందెవరో ప్రజలకు తెలుసన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఐఐహెచ్‌టీకీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందామన్నారు. ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేయాలని ప్రధాని, కేంద్రమంత్రులను కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వారు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి తక్షణమే మంజూరు చేశారని చెప్పారు. నాంపల్లి తెలుగు వర్సిటీలో ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేనేతల జీవన విధానంలో మార్పులు రాలేదు. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు చెల్లించలేదు. కాంగ్రెస్ వచ్చాక వెంటనే వాటిని విడుదల చేశాం. 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. చేనేతల రుణభారం రూ.30 కోట్లు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కుల, చేతి వృత్తులకు సముచిత న్యాయం చేస్తాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. నైపుణ్యం గల చేనేత కళాకారులు, నూతన ఆవిష్కర్తల కోసం ఐఐహెచ్‌టీ ప్రారంభించారు. చేనేత రంగంలో ఆవిష్కర్తల ప్రోత్సాహానికి ప్రత్యేక కోర్సులు, శిక్షణ కార్యక్రమాలను ఇక్కడ అందించనున్నారు. అధునాతన పరిశోధన అవకాశాలను ఈ సంస్థ కల్పించనుంది. ఏటా 60 మందికి టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిఎ÷-లొమా కోర్సులు ఇవ్వనున్నారు. రైతన్న, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. చేనేత సమస్యలకు సాంకేతికతే ముఖ్య కారణం. చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతులు కావాలి. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. మన పిల్లలకు మన నైపుణ్యం అందించేందుకు ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ సమయంలో కేవలం 10 రోజుల్లోనే ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి ఐఐహెచ్‌టీ తరగతులు తెలుగు వర్సిటీలో అందిస్తున్నాం. త్వరలో ఐఐహెచ్‌టీని స్కిల్ వర్సిటీకి తరలింపు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి. చిన్న వయస్సులోనే రేవంత్ సీఎం అయ్యారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని కృషి చేస్తున్నారని అన్నారు.

## 90 స్థానాల్లో పోటీ చేస్తాం.. కాంగ్రెస్‌కు ఆప్ అల్టిమేటం!

**తొలి అక్షరం/ఛండీగఢ్,సెప్టెంబర్9:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని భావిస్తున్న కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీ(ఆప్)ల మధ్య సీట్ల సర్దుబాటుకు చర్చలు కొనసాగుతున్నాయి.పొత్తుపై కాంగ్రెస్, ఆప్ నేతలు ఇప్పటికే పలుమార్లు చర్చలు జరిపినా సీట్ల పంపకాలపై స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ సుశీల్ గుప్తా సోమవారం కీలక వ్యాఖ్యలు చేశారు.నేటి సాయంత్రంలోగా కాంగ్రెస్ నుంచి ఎలాంటి ప్రతిపాదన రాకుంటే మొత్తం 90 స్థానాల్లో పోటీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నమని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో పొత్తుపై తమకు పార్టీ అధిష్టానం నుంచి తమకు ఇప్పటివరకూ ఎలాంటి సందేశం రాలేదన్న ఆయన.. సోమవారం 90 స్థానాలకు అభ్యర్థుల జాబితాను విడుదల చేసేందుకు హర్యానా ఆప్ యూనిట్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.'ఆప్ హర్యానా చీఫ్‌గా నేను 90 అసెంబ్లీ స్థానాలకు పోటీకి సిద్ధమవుతున్నాను. పొత్తు గురించి పార్టీ హైకమాండ్ నుంచి మాకు ఎలాంటి సమాచారం రాలేదు. ఈరోజు నిర్ణయం రాకపోతే, సాయంత్రంలోగా మొత్తం 90 స్థానాలకు మా జాబితాను విడుదల చేస్తాం' అని గుప్తా తెలిపారు.కాగా హర్యాలో పోటీకి ఆప్ పూర్తిగా సిద్దంగా ఉందని పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు కొలిక్కివచ్చిందని, పార్టీ కేంద్ర నాయకత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన అనంతరం అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా కాంగ్రెస్ ఆప్ మధ్య పొత్తుపై కొనసాగుతున్న తరుణంలో.. పార్టీ తరపున చర్చలకు నాయకత్వం వహిస్తున్న ఆప్ ఎంపీ రాఘవ్ మాట్లాడుతూ.. పొత్తుపై సానుకూల ఫలితం వస్తుందని తాను ఆశిస్తున్నానని తెలిపారు. ఇరు పార్టీలకు ప్రయోజనం కలిగించేలా పొత్తు ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారుఅక్టోబర్ 5న జరిగే హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఇరు పార్టీలు సూత్రప్రాయంగా అంగీకరించాయని పలువురు చెబుతున్నా కార్యాచరణలో అది సాధ్యమయ్యేలా లేదని సమాచారం. కొన్ని సీట్లపై ఆప్ పట్టుబడుతుండటంతో చర్చల్లో ప్రతిష్టంభన నెలకొందని తెలుస్తోంది. 20 స్థానాలు కావాలని ఆప్ డిమాండ్ చేస్తుండగా సింగిల్ డిజిట్ స్థానాలనే కాంగ్రెస్ ఆఫర్ చేస్తుండటంతో చర్చలు ఓ కొలిక్కిరావడం లేదని తెలిసింది.





# మృతురాలి కుటుంబానికి గుడుపూడి నవీన్ రావు పరామర్శ

**- మహబూబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్**



**తొలిఅక్షరం/మరిపెడ,సెప్టెంబర్9:** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన ఎరసాని రమణారెడ్డి సతీమణి స్వరూప అనారోగ్యానికి గురై హైదరాబాదులో మృతి చెందింది.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయం సంస్థల మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చరు.డెంగ్యూతో చిన్న వయసులోనే చెందటం విచారకర మన్నారు. వారి పిల్లలను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు.ఆయన వెంట చింతల వెంకన్న,వేర్మరెడ్డి రమేష్ రెడ్డి,యాకుబ్ పాషా,తుమ్మ సత్యం,ఎర్రసాని రంగారెడ్డి,ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వర్షాలకు దెబ్బ తిన్న పంట పొలాల పరిశీలించిన మండల వ్యవసాయ అధికారిని పి.వాహిని



**తొలి అక్షరం/దంతాలపల్లి,సెప్టెంబర్9:** దంతాలపల్లి మండలం దాట్ల,బీరిశెట్టిగూడెం గ్రామాలలో గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగి,దెబ్బ తిన్న పంట పొలాలను మండల వ్యవసాయ అధికారినీ పీ.వాహిని స్వయంగా వెళ్లి పొలాలు అన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు దీక్షిత్,శిరీష,రైతులు సంపేట మల్లయ్య,తునికి నరేష్ తదితరులు ఉన్నారు.

# బందెల దొడ్డి స్థలాన్ని స్వాధీనము చేసుకున్న వడ్లకొండ గ్రామపంచాయతీ



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్9:** జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామపంచాయతీ పూర్వము నుండి నేటి వరకు గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్న బందెల దొడ్డి స్థలాన్ని వడ్లకొండ గ్రామానికి చెందిన వ్యక్తులు గ్రామపంచాయతీ అనుమతి లేకుండా బందెల దొడ్డి స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేస్తున్న క్రమంలో వడ్లకొండ గ్రామపంచాయతీ రికార్డుల ప్రకారం బందెల దొడ్డి స్థలము గ్రామపంచాయతీ కార్యాల యానికి చెందిందని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్వాధీన ము చేసుకోబడినది.బందెల దొడ్డి ఇంటి నెంబర్.2/23/2 కు సంబంధించిందని ఈ స్థలాన్ని ఆక్రమించిన వారిపై పంచా యతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 97(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడును గ్రామపంచాయతీ కార్యాలయం వడ్లకొ ండ సిబ్బంది హెచ్చరిక బోర్డును పాతడం( నాటడం) జరిగింది.

# జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం

**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్9:**కాళోజి జన్మదినమ్ పురస్కరించుకొని పర్వతగిరి స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహించారు. కాలోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ.. మన భాష యాస తెలంగాణ గొప్ప సంస్కృతి అని దానిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ పౌరుని మీద ఉందని అన్నారు కాళోజి నారాయణరావు అక్షరాన్ని ఆయుధంగా మార్చి నిజాం కు వ్యతిరేకంగా పోరాడిన తీరు స్ఫూర్తిదా యకమని అన్నారు. నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు.తెలుగు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు డాక్టర్ ఎం భాస్కర్ రాధాకృష్ణ కుమారి రేఖ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజి



**తొలి అక్షరం/దంతాలపల్లి,సెప్టెంబర్9:** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో ప్రధానోపాధ్యాయులు, ఉపధ్యాయులు కాళోజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా హెచ్ఎమ్ కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన వారు మాట్లాడుతూ... తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు కాళోజీ అని కొనియాడారు.తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడని, తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడం పాటు తన కవితల ద్వారా తెలంగాణ ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడని,వారి రచనల స్ఫూర్తి తెలంగాణ సాధించడానికి మరింత దోహదం చేసిందని, భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని,తెలంగాణ భాష, యాసను బతికించుకోవాలని, ప్రతి ఊరిలో గ్రంథాలయం ఉండాలని,మనది బడి పలుకుల భాష కాదని పలుకుబడుల భాష అని,మన భాష పరిరక్షణలో ఇటు ఉపాధ్యాయులుగా మనం,అటు సాహితి కారులు సమాజక బాధ్యతగా మన తెలంగాణ భాష, యాసను కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే బాల కవి సమ్మేళనం,వ్యాస రచన,ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ఆర్.విజయ్ కుమార్, జి.స్వప్న, కె.రమేష్,ఎమ్. సునీత,సిసిహెచ్ ప్రేమాకుమార్, కె.రామయ్య,బి.రిషిత,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ టివి5 జలగం శేఖర్‌కి కన్నీటి వీడ్కోలు



**తొలి అక్షరం/పెద్దవంగర,సెప్టెంబర్9:**శేఖర్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి.మండలం లోని చిన్నవంగర గ్రామానికి చెందిన టివి5 ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ టియూడబ్ల్యూజిఐజియూ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జలగం శేఖర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకోని నేడు వారి అంత్యక్రియల్లో పాడె మోసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.వారి మృత దేహానికి పూలమాల వేసి వారి ఆత్మకి శాంతి కలగాలని, వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య,యూత్ నాయకులు హరీష్, నాయకులు సుదీర్,భాస్కర్ మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్షర తపస్వి కాళోజి: టిపిటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు యాకయ్య



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబరు9:** ప్రజాకవి కాళోజీ నారాయణరావు అక్షర తపస్విఅని టీపిటీ ఎఫ్ మండల శాఖ అద్యక్షులు యాకయ్య కొనియాడారు. సోమవారం నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామాల్లో జరిగిన టీ పిటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు గారి జయంతి కార్యక్రమం మండల అధ్యక్షులు యాకయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూ...అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అని చెప్పిన కాలోజి కష్టాంలో ఉన్న జనాల కోసం తన కలాన్ని వాడి కోసమే మాట్లాడిన వ్యక్తి అని, తన కవితల ద్వారా తెలంగాణ భాష,యాసఎంతమంచిగుంటదో ప్రపంచానికి తెలియజేసి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన మహాకవి అని సమాజా అసమాన తలపైపదునైన కవితలను తూటాలుగా పేల్చిన ప్రజాకవిఅనికొనియాడారు. సంఘ ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ మాట్లాడుతూ నీతి, నిజాయితీతోపాటుఅంతకుమించి చిత్తశుద్ధిని తన కవితలలో చూపిన మహానీయుడని, కవితావేశంతో నిండిన తన గొంతుకతో తెలంగాణ ప్రజలను మేల్కొల్పినవ్యక్తి,స్వాతంత్రోద్యమం నుండి తెలంగాణఉద్యమం వరకు అలుపెరగని పోరాటం చేసినిజాం నిరంకుశత్వం అంతమొందించడంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు కే.పద్మావతి,జిల్లా కౌన్సిలర్ కే.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మూడవరోజు లంబోదర అవతారంతో భక్తులకు దర్శనం

**- విగ్రహ దాత మేకల యాదయ్య నరసమ్మ**

**- 11వ వార్డ్ నిజాంపేట్ మున్సిపల్ మహాబల్ యూత్ ఆధ్వర్యంలో...**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్9:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలు గ్రామాలలో యువకులు, కుల సంఘాల నాయకుల భక్తిశ్రద్ధలతో వినాయకుల విగ్రహ ప్రతిష్టన గ్రామాలలో భారీ ఊరేగింపుల మధ్యన గణనాథులు కొలువులు తీరారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రాల తో పాటు 11వ వార్డ్ నిజాంపేట్ మున్సిపల్ పలు విగ్రహాలతో పాటు, రెడ్మీ గా తయారైన భారీ విగ్రహాలను గ్రామాలలో యువత కుల సంఘాల నాయకులు కొనుగోలు చేసుకుని గ్రామాలలో భారీ ఊరేగింపుతో మండపాలలలో వినాయకులను నెలకొల్పారు. మొదటి రోజున, ఆదివారం ఉదయం నుంచి మండపాల వద్ద మహిళలు, నూతన జంటలు, పిల్లా పాపాలతో గణనాధుని మండపంలో వేదమంత్రాలు మధ్యన ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని పూజల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో పిల్లాపాపలతో తిరక్క పూలు, పిండి వంటలు, లడ్డూలు పులిహోర వంటివి వినాయకుడికి పూజలు నిర్వహించి భక్తులకు పంపిణీ చేశారు. గ్రామాలలో పలు వీధులలో పలు సంఘాల నాయకులు వినాయకుల ఏర్పాట్ల కోసం పెద్ద మండపాలు నిర్వహించి భక్తి పూజలతో పాటు, వ్యాచారచన పోటీలు సైతం నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించే గణనాధుని పూజలకు మహిళలు ఉపవాస దీక్షలు చేసి పూజలు కొనసాగించడం పట్ల మండపాల వద్ద కన్నుల పండుగగా ఉత్సవాలు జరుగుతున్నాయి. ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడిని ఉత్సవాలను పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు మహాబల్ యూత్ కమిటీ సభ్యులు శ్యామ్, శ్రీకాంత్, జితేందర్, రాము, రాకేష్, రామి , జాన్, సాయి, శివ, రాజు, సాయి పూరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్ టివి5 జలగం శేఖర్ అకాలమరణం దిగ్భ్రాంతిని కలిగించింది

**- తొలి అక్షరం ఎడిటర్ డా.పస్తం సైదులు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్9:** సీనియర్ జర్నలిస్ట్ టివి5 జలగం శేఖర్ అకాలమరణం దిగ్భ్రాంతిని కలిగించిందనీ తొలి అక్షరం ఎడిటర్ డా.పస్తం సైదులు అన్నారు.సోమవారం చిన్న వంగర లో జలగం శేఖర్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంద్భంగా పస్తం సైదులు మాట్లాడుతూ...ఆయన మరణం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.జలగం శేఖర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వర్కింగ్ జర్నలిస్టులు పస్తం సాంబ, కొండ్లే ఉమేష్, తదితరులు ఉన్నారు.

# వరద బాధితులకు అండగా మరిపెడ ఫర్టీలైజర్ అసోసియేషన్





**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్9:** మానుకోట జిల్లా మరిపెడ మండలం ఉల్లిపెల్లి గ్రామం అకాల వర్షాలకు సర్వం కోల్పోయి సహాయం చేసే దాతల కొరకు వరద భాదితులు.ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు ఉల్లేపెల్లి పక్కనుండి ప్రవహిస్తున్న ఏటి వరద పెరిగి ఊరిని నీట ముంచినా విషయం తెలిసినదే,విషయం తెలుసుకున్న ఫర్టీలైజర్ దుకాన దారులు సోమవారం ఉల్లెపెల్లి గ్రామ వరద బాధితులకు బియ్యం,పప్పు,ఉప్పులు తదితర నిత్యావసర వస్తువులతో కూడిన సామాగ్రిని ఏడీఏ విజయ చంద్ర,ఏ ఓ వీరాసింఘ్,ఫర్టీలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వరద బాధితులను ఉద్దేశించి అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మీకు జరిగిన నష్టాన్ని ఎవరు పూడ్చలేనిది కానీ మాకు(ఫర్టీలైజర్ అసోసియేషన్)తోచిన సహాయం మేము అందిస్తున్నాము.అలాగే ఇలాంటి సమయాల్లో ధైర్యంతో ఉండాలని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఇలాంటి సమయాల్లో స్వచ్ఛంధ సంస్థలు,ప్రజా ప్రతినిధులు,ఉద్యోగులు,బడా పారిశ్రామిక వ్యాపార సంస్థల యాజమాన్యాలు ముందుకొచ్చి మానవతా దృక్పథంతో బాధితులను ఆదుకోని వారికి భరోసా కల్పించాలన్నారు.

# భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడికి పూజలు

**- ఆర్ఎస్ ప్లాజా గణేశుడి మండపంలో సౌందర్యలహరి పారాయణం**

**- అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు**



**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్9:** మానుకోట జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వరంలోని గణనాథుడు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో పూజలను అందుకుంటున్నారు. మహిళా భక్తులు సౌందర్య లహరి పారాయణం,భజన కీర్తనలు,భక్తి పాటలతో విఘ్నేశ్వరుడిని కొలుచుకొని నిత్య పూజలను అందిస్తున్నారు.గణనాథుని దర్శించుకున భక్తులకు అన్నదాన ప్రసాదాలను అందించారు.చిన్నపిల్లలకు డాన్స్ ప్రోగ్రాం నిర్వహించి బహుమతులను ఇవ్వడం జరిగింది.కొద్ది రోజుల్లోనే అలాగే మండల పరిధిలో డాన్స్ ప్రోగ్రాం నిర్వహించి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,సౌందర్యలహరి,పారాయణ మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజులపాటు మండలంలో ఆర్ఎంపి, పిఎంపి వైద్య సేవలు బంద్

**- మండల ప్రజలు సహకరించాలి**

**- ఆర్ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ పర్వతగిరి**



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్9:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి పి.ఎం.పి లపై ఐఎంఏ మరియు డిఎంహెచ్ఓ దాడులను నిరసిస్తూ తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ఆదేశాల మేరకు పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల ఆర్ఎంపి, పిఎంపీలు తమ వైద్య సేవలను నేటి నుండి నాలుగు రోజులపాటు నిలిపి వేసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు,అందుకు మండల ప్రజలు సహకరించాలని పర్వతగిరి మండల ఆర్ఎంపి పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులు జి. ఏకాంబ్రం తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ వచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా గ్రామీణ ప్రజలకు ధైర్యాన్నిచ్చి ప్రాథమిక వైద్యాన్ని అందించామని, కొంతమంది ఆర్ఎంపీలు తమ ప్రాణాలను కూడా కోల్పోయారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల వెల్ఫేర్ ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు జ్వరం వచ్చిందని ఇలా చేస్తున్నారా?


- హెచ్చరిస్తున్న వైద్యులు
- జ్వరం ఎవరు ? మన నేస్తమా ?
- మన శత్రువా ? ఏంటి తెలుసుకోవాలని ఉందా?

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్9:** ప్రతి ఇంట్లో తమ గారాల బిడ్డకో గారాల మనువడికో మనువరాలికో జ్వరం రాగానే కంగారు పడిపోయి పిల్లాడి పై ప్రేమ వల్ల పిల్లాడి అవస్థ చూడలేక చాలా తప్పుడు నిర్ణయాలు తీసుకుంటారు.తమ సొంత నిర్ణయాలతో వైద్యులను సంప్రదించకుండానే నేరుగా మెడికల్ షాపులో తమకు తెలిసిన యాంటిబయాటిక్స్ కొని తెచ్చుకుంటున్నారు.చాలామంది చిన్న పిల్లలకు సాధారణ జ్వరం వస్తే త్వరితగతిన ఉపశమనం కోసం ఎక్కువ డోస్ ఉన్న మందులను ఉపయోగిస్తుంటారు. వాస్తవానికి మందులు వాడిన అనంతరం శరీరంలో జరిగే ప్రక్రియ ఏ విధంగా ఉంటుందో చాలా మందికి తెలియదు.తమ సొంత నిర్ణయాలతో వైద్యులను సంప్రదించకుండానే నేరుగా మెడికల్ షాపులో తమకు తెలిసిన యాంటీబయాటిక్స్ కొని తెచ్చుకుంటున్నారు. ఇలా విచ్చలవిడిగా తెలిసీతెలియని జ్ఞానంతో వారు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు.ఇలా అస్సలు చేయొద్దనీ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గడ్డం చంద్ర కిరణ్ అంటున్నారు.

**మీ పిల్లాడికి జ్వరం ఉందా ?**

**అయితే కింద చెప్పిన విషయాలను పాటించండి:**

జ్వరం వచ్చిన కంగారులో ఎలాంటి ఇంజెక్షన్ అయినా పిల్లవాడికి వేయించి జ్వరం తగ్గించేయాలని చూస్తారు.దానికి కారణం జ్వరం అంటే భయం పిల్లాడు అంటే ప్రేమ కానీ మీరు తెలుసు కోవాల్సింది ఏంటి అంటే జ్వరం రావడం వల్ల పిల్లాడికి జరిగే హాని కంటే ఎక్కువ హాని మీరు కంగారు పడిపోయి అందిస్తున్న అనవసర ఇంజెక్షన్,మందుల వలన ఎక్కువ ఉండే అవకాశం ఉంది. జ్వరం ఎక్కువగా ఉన్నట్లయితే మొదటగా తడి బట్టతోని పిల్లాడి శరీరాన్ని అద్దుతూ కూడా జ్వరాన్ని తగ్గించుకోవచ్చు ఈ లోగా వెంటనే దగ్గరలో పిల్లల డాక్టర్ని సంప్రదించి తగిన చికిత్స చేయించుకోవడం ఉత్తమం. వాతావరణంలో మార్పులు వలన వరద నీటి కాలుష్యం వలన దోమల వలన ఈ మూడు నెలలు విష జ్వరాలు వచ్చే అవకాశం ప్రతి పిల్లవాడికి ఉంది.



**సొంతవైద్యం వద్దు**

కనీస అవగాహన లేకుండా చేసే సొంత వైద్యం ప్రమాదకరం. ముఖ్యంగా యాంటిబయాటిక్స్ సొంతంగా అస్సలు ఇవ్వకూడదు. వాటిని వైద్యులు సూచిస్తేనే ఇవ్వాలి.పిల్లలకు ఇచ్చే మందుల మోతాదు వారి బరువుపై ఆధారపడి ఉంటుంది.మోతాదు తక్కువగా ఇస్తే సరిగ్గా పనిచేయకపోవడం,ఎక్కువగా ఇస్తే దుష్ప్రభావాలు కలుగవచ్చు.మరో విషయం ఏంటంటే మార్కెట్లో లభించే జ్వరం మందుల్లో అనేక వ్యత్యాసాలుంటాయి. కావున జ్వరం వచ్చినప్పుడు సమీపంలో ఉన్న పిల్లల వైద్య నిపుణుల దగ్గరికి తీసుకెళ్లడం ఉత్తమం.

**జ్వరం వచ్చిన వెంటనే చేయకూడని విషయాలు**

జ్వరం రాగానే వెంటనే వెళ్లి స్వయంగా రక్త పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం లేదు.అనవసర ఆంటిబయోటిక్ స్టెరాయిడ్ ఇంజక్షన్లు తీసుకోవాల్సిన అవసరం లేదు.పిల్లవాడి ఆరోగ్య స్థితిని బట్టి అవసరం ఉంటేనే డాక్టర్ సలహా మేరకు రక్త పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.చాలా సందర్భాల్లో జ్వరం మొదలైన 48 గంటల తర్వాత చేసిన రక్త పరీక్షలకు మాత్రమే విలువ ఎక్కువ ఉంటుంది.మీరు అనవసర పరీక్షలకి మరియు ఫలితం లేని హానికరమైన ఇంజెక్షన్ లకి డబ్బులు ఖర్చుపెట్టే బదులు, ఒక క్వాలిఫైడ్ పిల్లల డాక్టర్ ని సంప్రదిస్తే పిల్లాడికి ఆరోగ్యం త్వరగా కోలుకోడానికి అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.పిల్లాడిని అనవసర మందుల బారిన పడేయకండి, మీ పిల్లల నూరేళ్ల జీవితం ఆరోగ్యంగా ఉండాలి అంటే మీ పిల్లవాడికి 18 ఏండ్ల వయస్సు వచ్చేవరకు పిల్లల డాక్టర్ ని సంప్రదించకుండా ఏలాంటి హానికర మందులు వెయ్యకండి.ప్రతి 100 మంది పిల్లలలో 95 మంది పిల్లలు జ్వరం వచ్చిన మూడో రోజు తర్వాతనే పిల్లల డాక్టర్నీ కలుస్తున్నారు ఇలా చేయటం వలన మీకు ఆర్థిక భారం పడుతుంది. ఎదుగుతున్నా కొద్దీ పిల్లాడికి ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి.

**- డాక్టర్ గడ్డం చంద్ర కిరణ్**

**- పిల్లల వైద్య నిపుణులు (ఎండీ)**

**- అమ్మ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్**

## వీధి కుక్కలు దాడి బాలుడికి స్వల్ప గాయాలు



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్9:** వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామంలో ఆదివారం మోడం శివ కుమారుడు మోడం అక్షిత్ 7 సంవత్సరాలు ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేశాయి. కుటుంబ సభ్యులు, స్థానికులు కుక్కలను తరిమి బాలుడిని కాపాడారు. స్వల్ప గాయాలు కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అధికారుల తో ఎన్నిసార్లు చెప్పినా కుక్కల బెడద తప్పడం లేదని, పెద్ద ప్రమాదం జరగకముందే ఇప్పటికైనా అధికారులు కుక్కల బెడద నుండి కాపాడాలని గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## విద్యుత్ వినియోగదారులకు ఒక సువర్ణ అవకాశం



**తొలి అక్షరం/ పర్వతగిరి, సెప్టెంబర్9:** పర్వతగిరి మండలంలోని కరెంటు మీటర్లు లేని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ ఒక అవకాశాన్ని కల్పిస్తుంది తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ సంబంధిత "డాక్యుమెంట్స్" ఇంటి పన్ను రసీ దు, ఆధార్ కార్డు రేషన్ కార్డ్ 938 రూ.లు మీ గ్రామానికి సంబంధించిన లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ లేదా అసిస్టెంట్ లైన్మెన్ మీ గ్రామానికి వస్తారు కావున వారికి చెల్లిస్తే మీకు విద్యుత్ మీటర్ అమర్చడం జరుగుతుంది ఈ రుసుము చెల్లించి రసీదు పొంది ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోగలరు. 17న ప్రజాపాలన జరగనుంది కావున వినియోగదారులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని అట్టి మీటరు గల నెంబరు ను ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోగలరు 200 యూనిట్ల గృహ జ్యోతి పథకమను వినియోగించుకోగలరని మా విన్నపము విద్యుత్ శాఖ ఏడిఈ/ఓపి.

## రాకాసి తండా, జల్లేపల్లి పునరవాస కేంద్రాలను సందర్శించిన జడ్పీ సీఈవో దీక్షత రైనా

**- పునరావాస కేంద్రాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలి - వరద బాధితులకు ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహకారం ఉంటుంది - సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్9:** తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా, జల్లేపల్లి గ్రామాలలో సోమవారం ఖమ్మం జిల్లా జడ్పీ సీఈవో దీక్షత రైనా సందర్శించారు.వరదలు వచ్చి నిరాశ్రయులైన రాకాసి తండా వరద బాధితులను చూచి చలించిపోయారు బాధితులకు ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహకారం ఉంటుందని ఆమె ధైర్యం చెప్పారు. అనంతరం జల్లేపల్లి గ్రామంలోని పునరవాస కేంద్రాన్ని సందర్శించి నిరాశ్రయులైన ప్రజలకు అన్ని విధాలుగా భోజనం ఏర్పాట్లు సమస్యలు తలెత్తకుండా చేయాలని మండల అధికారులకు సూచించారు. జల్లేపల్లి పునరావస్ కేంద్రంలో రాకాసి తండా వరద బాధితులకు స్వయంగా భోజనం వడ్డించారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో మాట్లాడుతూ..ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన గ్రామపంచాయతీలలో పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చూసుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశిస్తున్నామని ఆమె అన్నారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లోని ప్రజలు కూడా నివాస పరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఎవరికైనా శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ఉంటే వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి తెలపాలని అన్నారు. గ్రామాల్లోని ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరికైనా వైరల్ ఫీవర్ వస్తే పల్లె దాక్టర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్,ఎంపీ ఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అనూష, జల్లేపల్లి పంచాయతీ కార్యదర్శి రమేష్ రెవిన్యూ జూనియర్ అసిస్టెంట్ షేక్ అజీజ్ ఏఎన్ఎం సుగుణ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా దామరచర్లలో ఘోర రోడ్డు ప్రమాదం

**- ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు**




**తొలి అక్షరం/మిర్యాలగూడ,సెప్టెంబర్9:**నల్గొండ జిల్లాలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం సంబంధించింది. ఈ సంఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల మండలం బోత్తలపాలెం వద్ద ఆగి ఉన్న బొలెరో వాహనాన్నిడీసీఎం లారీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతులు ఇద్దరు దేవరకొండ పట్టణానికి చెందిన యాది, రిజ్వాన్ గా పోలీసులు గుర్తించారు కేబుల్ పనిచేస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని తెలుస్తుంది. వాడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో భద్రతా చర్యలు బలంగా ఉండాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్




**తొలి అక్షరం/మిర్యాలగూడ,సెప్టెంబర్9:** దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉన్నత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పవర్ ప్లాంట్ లో చోరీ జరగడం ఇది రెండవ సారి భద్రత కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారు.. దీనికి కారణం అయిన ప్రతిఒక్కరిపై కఠినమైన చర్యలు తీసుకుంటాము .. అలాగే మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు బలంగా ఉండాలి అని అధికారులకు సూచించారు.. ఇది ప్రభుత్వం ఖజానా అంటే ప్రజలది ప్రజల ధనాన్ని దొచ్చుకోకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులది అంటే మనదే.. గత పాలనలో జరిగిన పొరపాట్లను జరగకుండా. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాలని అన్నారు.. మరో సారి ఇలాంటి ఘటనలు జరిగితే ప్రతిఒక్కరిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పవర్ ప్లాంట్ ఎస్సీ ఇతర ఉన్నత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తొలి అక్షరం కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,సెప్టెంబర్9:** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి కంటే పాలెం డొంకదారి సంత బజారు రాజీవ్, నగర్ లో ఉన్న నాలుగు బాటల కూడలిలో గత నెలలో ఇదే గుంత పూడ్చే విషయమై తొలి అక్షరం లో వార్త ప్రచురించగా మున్సిపాలిటీ అధికారులు లేటుగా స్పందించిన స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగగా ఆ పనిని సోమవారం పూర్తి చేయడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.ఈ గుంత పొడిచిన మున్సిపల్ అధికారులకు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.


తొలి అక్షరం
తెలుగు దినపత్రిక
నాసిరకం పనులు చేసి బిల్లులు దండుకుంటున్న కాంట్రాక్టర్లు ప్రజా ప్రతినిధులు



## ఘనంగా కామ్రేడ్ మావో 48 వర్ధంతి




**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్9:** మార్క్సిస్టుమావోపాధ్యాయుడు కామ్రేడ్ మావో వర్ధంతిని సిపిఐ (యం ఎల్) నాయకులు ఘనంగానిర్వహించారు. సోమవారం మండలంలోని బంజార గ్రామాల్లో మావోను స్మరించుకుంటూ సిపిఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసి నాయకులు ఇరుగు అనిల్ మార్క్సిస్టు మావో ఉపాధ్యాయుడు కామ్రేడ్ మావో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం ఈ సందర్భంగా సిపిఐ(యంయల్ )న్యూడెమోక్రసి నాయకులు ఇరుగు అనిల్ మాట్లాడుతూ ఆధునిక ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రభావంతమైన వ్యక్తులలో మావో ఒకరు అన్నారు .చైనాలో భూస్వామ్య విధానాన్ని రద్దు చేయుటకు కామ్రేడ్ మావో నాయకత్వంలో సుదీర్ఘ సాయుధ పోరాటం జరిగింది అని అన్నారు .చైనాలో విప్లవాన్ని విజయవంతం చేయడంలో సోవియట్ యూనియన్ సహాయం తీసుకున్నడన్నారు. చైనాలో మావో నాయకత్వంలో లాంగ్ మార్చ్ చేసి చరిత్రలో నిల్చున్నారు. విప్లవం విజయవంతమైన తర్వాత సాంస్కృతిక విప్లవాన్నీకి పిలుపునిచ్చారు. పాత ఆచారాలు అలవాట్లు ఆలోచనలు సంస్కృతిలో తుది ముట్టించుట తీవ్ర కృషి చేశారని,చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చాక మావో ప్రపంచమంతట ఆయన ఆలోచనలుసుపరిచితం అని కొనియాడారు. మావో ఆలోచనలు ఆచరిస్తూ ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు డివిజన్ ఉపాధ్యక్షులు ములకలపల్లి నితిన్,మెరుగు నవీన్, యాకలక్ష్మి, మహేశ్వరీ, లెనిన్‌లు పాల్గొన్నారు.

## సాహిత్యానికి కాళోజీ ఉద్యమ స్ఫూర్తి: తాహసిల్దార్ నాగరాజు




**తొలి అక్షరం/ నర్సింహులపేట, సెప్టెంబర్9:** పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు తెలంగాణ సాహిత్యానికి సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనమని తాహసిల్దార్ నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో నాయాబ్ తాహసిల్దార్ సంజీవ తో కలిసి ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక ఉద్యమకారునిగా, కవిగా తెలంగాణ సమాజానికి కాళోజీ చేసిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. అన్యాయం ఎక్కడ జరిగినా కాళోజీ గళమెత్తేవారని, అసమానతలు, దోపిడీ, నిరాదరణకు గురవుతున్న వారిలో ఆయన కలం చైతన్యాన్ని నింపిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆర్.ఐ అఖిల్, రెవెన్యూ సిబ్బంది రమేష్, మోహన్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్షణపై అవగాహన

**- వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం - 76మందికి వైద్యపరీక్షలు**

**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్9:**ఆరోగ్య రక్షణ సదస్సులో భాగంగా మండలంలోని ఎస్సీ కాలనీలో సోమవారం మెడికల్ ఆఫీసర్ చైతన్య ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తాహసిల్దార్ నాగరాజు సందర్శించి సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న వారి ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. జ్వరం, కీళ్ల నొప్పులతో సుమారు 76 మంది బాధపడుతున్న వారి రక్తనమూనాలు సేకరించడంతో పాటు వారికి మందులు అందజేశారు. జ్వరంతో ఉన్నవారికి డెంగ్యూ, మలేరియా టెస్టులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెచ్.వి సుజాత, ఎం.ఎల్.హెచ్.పి అన్వేష్, ఏ.ఎన్.ఎం ప్రసన్న కుమారి, కృష్ణవేణి, ఆశాలు వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# రిలేషన్‌షిప్‌లో చేదు అనుభవాలు

## - నటి తమన్నా స్వానుభవం



రిలేషన్‌షిప్‌లో తాను కూడా కొన్ని చేదు అనుభవాలు ఎదుర్కొన్నానని నటి తమన్నా చెప్పారు. టీనేజ్‌లోనే తొలిసారి ప్రేమలో పడ్డానని.. కొన్ని కారణాలతో అది వర్కౌట్ కాలేదని తెలిపారు. తన జీవితంలో రెండు బ్రేకప్స్ ఉన్నాయని వివరించారు. ఇప్పటివరకూ రెండుసార్లు నా హృదయం ముక్కలైంది. ఆ సమయంలో నాకెంతో బాధగా అనిపించింది. టీనేజ్‌లో ఉన్నప్పుడే తొలి హార్ట్‌బ్రేక్ ఎదుర్కొన్నాను. ఒక వ్యక్తి కోసం నచ్చిన జీవితాన్ని వదులుకోవడం నాకు నచ్చలేదు. జీవితంలో ఏదో సాధించాలని.. కొత్త విషయాలు అన్వేషించాలనేది నా భావన. ఆ కారణంతోనే ఆ బంధం నిలవలేదు. ఆ తర్వాత మరో వ్యక్తితో కొంతకాలం రిలేషన్‌లో ఉన్నా. అయితే.. అతడు నాకు సెట్ కాడనిపించింది. ప్రతి చిన్న విషయానికీ అబద్ధం చెప్పేవాళ్లంటే నాకు ఇష్టం ఉండదు. అలాంటి వ్యక్తితో బంధాన్ని కొనసాగిస్తే ప్రమాదం అని అర్థమైంది. అలా అది కూడా ముగిసిపోయిందని తమన్నా తెలిపారు. రాజమౌళితో వర్క్ చేయడంపై స్పందిస్తూ.. బాహుబలి' కోసం నేను రాజమౌళితో కలిసి పని చేశాను. అద్భుతమైన వ్యక్తి. కమర్షియల్ చిత్రాల్లోనూ భావోద్వేగాలను కీలకంగా చూపిస్తారు. మూగజీవాలు–మనుషుల మధ్య ఉండే ఎమోషన్స్‌నూ చక్కగా తెరపైకి తీసుకువస్తారు. కథ చెప్పే విధానం బాగుంటుంది. ఆయన ప్రీ ప్రొడక్షన్ మరో స్థాయిలో ఉంటుంది. సీన్ ఏదైనా సరే.. నటీనటుల కంటే ముందు ఆయనే రిహార్సల్స్ చేస్తారు. 'బహుబలి'లో కొన్ని సన్నివేశాల్లో నేను విల్లు పట్టుకుని కనిపిస్తా. ఆ సీన్స్‌లో ఎలా యాక్ట్ చేయాలో ఆయనే నాకు వివరించి చెప్పారని తెలిపారు. దక్షిణాది చిత్రాల్లో ఎక్కువగా ఎమోషన్స్ ఉంటాయని.. భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారు సినిమా కథలు రాస్తారన్నారు. అనుకున్న కథను పూర్తిస్థాయిలో స్క్రీన్‌పైకి తీసుకు వచ్చేందుకు కష్టపడతారని కొని యాడారు. దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ వరుస ప్రాజెక్ట్‌లు చేస్తున్నారు తమన్నా. 'స్త్రీ 2'లో స్పెషల్ సాంగ్ చేశారు. ఆమె కీలక పాత్రలో నటిస్తున్న 'ఓదెల 2' చిత్రీకరణ దశలో ఉంది. తమ న్నా కొంత కాలంగా విజయ్ వర్మతో రిలేషన్‌లో షిప్‌లో ఉన్న విషయం తెలిసిందే. 'లస్ట్ స్టోరీస్' సమయంలో తమ మధ్య రిలేషన్ మొదలైందని ఇప్పటికే ఈ జంట పలు సందర్భాల్లో తెలియజేసింది.

# రజనీకాంత్‌పై విఘ్నేష్ లైవ్ పాడ్‌కాస్ట్

## - గిన్నిస్ రికార్డులో 50 గంటల నిర్విరామ ప్రదర్శన



సినీ పరిశ్రమలో రజనీకాంత్‌కు ఉన్న ఫాలోయింగ్ తెలిసిందే. తన నటన, స్టైల్‌తో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. తాజాగా ఈ సూపర్ స్టార్‌పై ఉన్న అభిమానాన్ని ఓ నటుడు వినూత్నరీతిలో చాటి గిన్నిస్ రికార్డును సొంతం చేసుకున్నారు. అతడి అభిమానానికి ఫిదా అయిన రజనీకాంత్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక మెసేజ్ పంపారు. నటుడు విఘ్నేశ్ చిత్ర పరిశ్రమకు చెందిన దర్శకులు, నటులు, రజనీ వీరాభిమానులతో లైవ్ పాడ్‌కాస్ట్ నిర్వహించారు. నిర్విరామంగా 50 గంటల పాటు తలైవాకు సంబంధించిన విశేషాలను పంచుకున్నారు. సెప్టెంబర్ 6న ప్రారంభమైన ఈ కార్యక్రమం సెప్టెంబర్ 8 సాయంత్రం 8 గంటల వరకు సాగింది. 50 గంటల లైవ్ చేసినందుకు విఘ్నేశ్‌ను అభినందిస్తూ దర్శకుడు శశికుమార్ గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్ అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న రజనీకాంత్.. విఘ్నేశ్‌కు ప్రత్యేకంగా వాయిస్ నోట్ పంపారు. 'విఘ్నేశ్ మిమ్మల్ని ఎలా ప్రశంసించాలో నాకు అర్థం కావట్లేదు. మీ అభిమానానికి మాటలు రావడం లేదు. 50 గంటలు ఇంటర్వ్యూ చేశారంటే చిన్న విషయం కాదు. హ్యాట్సాఫ్ టు యూ. మీ అభిమానానికి ప్రతిఫలంగా నేనేం ఇవ్వాలో తెలియట్లేదు. ఎప్పటికీ మీరు నా హృదయంలో ఉంటారు. లవ్ యూ' అంటూ రజనీ ఆనందం వ్యక్తంచేశారు. సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తలైవా వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. టి.జి.జ్ఞానవేల్ దర్శకత్వంలో 'వెట్టయాన్'లో నటించారు. తెలుగులో 'వేటగాడు' పేరుతో ఇది అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ కీలకపాత్రలు పోషించారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ'లో చేస్తున్నారు. ఇందులో దేవా పాత్రలో కనిపించనున్నారు. నాగార్జున.. సైమన్‌గా, కలీషాగా ఉపేంద్ర నటిస్తున్నారు. సత్యరాజ్, శ్రుతిహాసన్, సౌబిన్ షాహిర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం విశాఖపట్నంలో కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు.

# యాక్షన్ డ్రామాగా దేవర మూవీ





## సందీప్ వంగాతో ఎన్టీఆర్ తదుపరి చిత్రంపై ర్యూమర్స్

ఎన్టీఆర్ నటిస్తున్న 'దేవర'లోని పాట విడుదలైన దగ్గర నుంచి రోజూ హీరో ఎన్టీఆర్ పేరు టాప్‌లో కొనసాగుతోంది. తాజాగా 'దేవర' ట్రైలర్ రిలీజ్ అప్‌డేట్ పంచుకోవడం, ఎన్టీఆర్ ప్రమోషన్స్ కోసం ముంబయి వెళ్లడం, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగాను కలవడం.. ఇలాంటి విశేషాలతో నేడు యంగ్ టైగర్ పేరు మీద పోస్ట్‌లు తెగ షేర్ అవుతున్నాయి. ఎన్టీఆర్ హీరోగా డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కిస్తున్న చిత్రం 'దేవర'. సెప్టెంబరు 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఎన్టీఆర్ ముంబయి వెళ్లారు. అక్కడ అభిమానులతో కలిసి సందడి చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు ఎక్స్‌లో షేర్ అవుతున్నాయి. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ చిత్రం ట్రైలర్ రేపు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సెప్టెంబర్ 10 సాయంత్రం 5.04 గంటలకు దీన్ని రిలీజ్ చేయనున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. అందులో ఎన్టీఆర్ పవర్‌ఫుల్‌లో కనిపిస్తున్నారు. కత్తి పట్టుకొని సముద్రంలో నడుస్తున్నట్లు చూపించారు. మూవీ యూనిట్ కొత్త పోస్టర్ రిలీజ్ చేయడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా ముంబయి వెళ్లిన ఎన్టీఆర్ అక్కడ స్టార్ దర్శకుడు సందీప్ వంగాను కలిశారు. ఈఫొటో బయటకు వచ్చిన దగ్గర నుంచి రకరకాల చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం సందీప్ వంగా 'స్పిరిట్' పనుల్లో బిజీగా ఉన్నారు. దీని తర్వాత ఎన్టీఆర్‌తో సినిమా తీసే అవకాశం ఉందని కొందరు చర్చించుకుంటున్నారు. మరికొందరు మాత్రం 'దేవర ప్రమోషన్ భాగంగా సందీప్ వంగా ఈ టీమ్‌ను ఇంటర్వ్యూ చేస్తారని అనుకుంటున్నారు. ఎన్టీఆర్– సందీప్‌ల ఫొటో మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. 'దేవర' టీమ్ ఇటీవల మూడో పాటను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. 'కొరమీనా నిన్ను కోసుకుంటా ఇయ్యాల... పొయిమీన మరిగిందె మస్సాలా...' అంటూ మొదలయ్యే ఈ పాటని రామజోగయ్య శాస్త్రి రచించగా, అనిరుధ్ రవిచందర్ స్వరపరిచారు. ఈ పాటలో ఎన్టీఆర్ డ్యాన్స్, జాన్వీ కపూర్ అందం, ఆ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని టాప్‌లో కొనసాగుతోంది. సెప్టెంబర్ 27న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల ఓవర్సీస్‌లో దీని ప్రీసేల్ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. కొన్ని గంటల్లోనే 8లక్షలకు పైగా టికెట్స్ అమ్ముడయ్యాయి. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందు ఈ స్థాయిలో సేల్ అయ్యాయంటే ఇది రిలీజ్ అయ్యాక ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అనుకుంటున్నారు. ట్రైలర్ రిలీజ్ కంటే ముందే వన్‌మిలియన్ మార్క్ చేరుకుంటుందని అభిమానులు భావిస్తున్నారు. 'దేవర' విషయానికొస్తే.. 'జనతా గ్యారేజ్' తర్వాత హీరో ఎన్టీఆర్–డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రమిది. జాన్వీ కపూర్ ఈ మూవీతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత నేపథ్య కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# చిత్రసీమలో మరో పెళ్లి పెటాకులు

## - విడాకులు తీసుకుంటున్నట్లు జయం రవి వెల్లడి



నటుడు జయం రవి సంచలన ప్రకటన చేశారు. 15 ఏళ్ల వివాహ బంధానికి ఆయన స్వస్తి పలికారు. భార్యతో విడాకులు తీసుకున్నట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా రవి తన భార్య ఆర్తితో విడాకులు తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ విషయాన్ని వివరిస్తూ ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఇద్దరం ఇష్టపూర్వకంగానే విడాకులు తీసుకుంటున్నట్లు రవి నోట్‌లో తెలిపారు. జీవితం ఎన్నో అధ్యాయాల తో నిండిన ప్రయాణం. ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. మీలో చాలామంది నన్ను ఆదరించి నాకు మద్దతుగా నిలిచారు. అందుకే నేనెప్పుడు నా అభిమానులతో పారదర్శకంగా, నిజాయతీగా ఉంటాను. నేడు మీ అందరితో ఓ వ్యక్తిగత విషయాన్ని పంచుకుంటున్నా. ఈ విషయాన్ని భారమైన హృదయంతో మీకు చెప్పాల్సి వస్తోంది. ఎన్నో ఆలోచనలు, చర్చల తర్వాత నేను, నా భార్య ఆర్తి విడాకులు తీసుకోవాలనే కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్నాం. తొందరపాటుతో ఈ నిర్ణయం తీసుకోలేదు. మా ఇద్దరి మంచి కోసమే ఇలా చేస్తున్నాం. మాతో పాటు మా కుటుంబ సభ్యుల గోప్యతను గౌరవించాలని మీ అందరినీ కోరుతున్నాను. ఈ విషయంపై ఆరోపణలు మానేయాలని అందరినీ కోరుతున్నా, ఇది పూర్తిగా మా వ్యక్తిగత విషయం. సినిమాల్లో నటిస్తూనే ఉంటాను. మీ అందరికీ వినోదాన్ని పంచడం కోసం కష్టపడతాను. ఎప్పటికీ మీ జయం రవిగా మీ గుండెల్లో ఉంటా. ఎప్పటికీ ఇలానే సపోర్ట్ అందిస్తారని ఆశిస్తున్నా' అని జయం రవి పేర్కొన్నారు.

# సుధీర్ బాబు...మా నాన్న సూపర్ హీరో'




ఈ ఏడాది హరోంహర సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్‌బాబు. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న తాజా చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. ఇప్పటికే ఫాదర్స్ డేసందర్భంగా రిలీజ్ చేసిన ప్రీలుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ షేర్ చేశారు. చేతక్ బండిపై కూరగాయలు తీసుకెళ్తున్న సుధీర్ బాబు, స్కూల్‌కెళ్తున్న చిన్నారికి షేక్ హ్యాండ్ ఇవ్వడం ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. 'లూసర్' వెబ్‌సిరీస్ ఫేం అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వి సెల్యులాయిడ్, సీఏఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో విభిన్న కథాంశంతో ఈ మూవీని తెరకెక్కించబోతున్నామని ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు దర్శకుడు. ఈ మూవీలో సాయిచంద్, షాయాజీషిండే, రాజు సుందరం, శశాంక్, ఆమని, హర్షిత్ రెడ్డి ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి జై క్రిష్ సంగీతం అందిస్తుండగా..సునీల్ బలుసు నిర్మిస్తున్నారు.

# ఉరుకు పటేల..సాదాసీదా లవ్ స్టోరీ

'ఉలవచారు బిర్యానీ'తో కథానాయకుడిగా పరిచయమయ్యారు తేజస్ కంచర్ల. తదుపరి 'హుషారు' చిత్రంతో విజయం అందుకున్నారు. పాయల్ రాజ్‌పుత్‌లో 'ఆర్‌డిఎక్స్ లవ్' చిత్రం చేశారు. అది అంతగా ఆకట్టు కోలేదు. తాజాగా ఆయన 'ఉరుకు పటేల' అంటూ వినాయక చవితి సందర్భంగా థియేటర్స్‌లోకి వచ్చారు. 'గెట్ ఉరికిరైడ్' అన్నది సినిమా ట్యాగ్ లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను నిర్మించారు. ఈ చిత్రంలో ఎలా ఉందో చూద్దాం. గ్రామ సర్పంచ్ రామరాజు (గోపరాజు రమణ) కుమారుడు పటేల (తేజస్ కంచర్ల). తన తండ్రిని ఎవరైనా చిన్న మాట అన్నా సహించదు. ఏడో తరగతితో చదువు ఆపేసిన పటాలాకు ఊర్లోనే కాదు, పక్క ఊరి వాళ్లు కూడా అమ్మాయిని ఇవ్వరు. తనకు మాత్రం బాగా చదువుకున్న అమ్మాయిని పెళ్లాడాలని కోరిక. ఓ స్నేహితుడి పెళ్లిలో డాక్టర్ అక్షర (ఖుష్బూ చౌదరి) పరిచయమవుతుంది. పరిచయం స్నేహంగా మారాక, ఓ ప్రమాదం నుంచి ఆమెను కాపాడతాడు పటేల.. అప్పటి నుంచి అతని ప్రేమలో పడుతుంది అక్షర. అసలు చదువులేని అబ్బాయిని డాక్టర్ వృత్తిలో ఉన్న ఆమె ప్రేమలో పడటానికి, పెళ్లి చేసుకుంటాను అనడానికి కారణమేంటి? అక్షర పుట్టినరోజున విష్ చేయడానికి వెళ్లిన పటేలాకు ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి. అక్షర కుటుంబాన్ని చూసి పటేల భయపడటానికి కారణమేంటి అన్నది మిగతా కథ. తెలంగాణలోని ఓ పల్లెలో సాగే సింపుల్ లవ్, థ్రిల్లర్ ఇది. సర్పంచ్ అయిన తండ్రి వెనుక తిరుగుతూ సరదాగా లైఫ్ సాగించే ఓ కుర్రాడి కథ. ప్రేమించి, పెళ్లి చేసుకుంటానన్న ఓ యువతి అతన్ని ఎందుకు చంపాలనుకుంటుంది అన్నది ట్విస్ట్. పథమార్ధం అంతా స్నేహితులు, లవ్, కామెడీతో ఫస్టాప్ సరదాగా సాగిపోతుంది. ఇంటర్వెల్ దగ్గర అసలు కథేంటి అన్నది రివీల్ అవుతుంది. నరబలి, వేరొక వ్యక్తి రక్తంతో తడిపితే అనారోగ్యంతో ఉన్న మనిషి లేచి నిలబడతారు అన్న మూఢనమ్మకాలు, వాటి ప్రభావం మనిషిపై ఎలా ఉంటుందనేది చెప్పారు. ఫస్టాఫ్ ఫన్‌గా సాగినా చాలా సినిమాల్లో చూసిన భావనే కలుగుతుంది. ఇదే కథను కామెడీ థ్రిల్లర్‌లా కాకుండా పూర్తిగా థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కించి ఉంటే ఇంపాక్ట్ బావుండేది. అయితే దర్శకుడు వివేక్ థ్రిల్లింగ్ అంశాలతోపాటు చక్కని ప్రేమ కథ, కామెడీని కూడా అందించాలనుకునే ప్రయత్నం చేశారు. సెకెండాఫ్ ట్విస్ట్ బావుంది. కాకపోతే ఆసుపత్రి సన్నివేశం లెంగ్త్ ఎక్కువ లేకుండా చూసుకుంటే బావుండేది. ఇంటర్వెల్ ముందు ట్విస్ట్, ÷–లకైమాక్స్ ముందు మరొక ట్విస్ట్... ఆ రెండింటి ఆధారంగా దర్శకుడు కథ నడిపించారు. ట్విస్ట్‌లు బాగానే ఉన్న వాటికి మధ్యలో ఉన్న సన్నివేశాలు రక్తికట్టించలేదు. ఇక ఆర్టిస్ట్‌ల విషయానికొస్తే.. పటేలగా తేజస్ కంచర్ల పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యారు. సినిమా సినిమాకు ÷న్ అవుతూ ఈ చిత్రంలో చక్కని నటన కనబర్చారు. తనలో ఈజ్, ఎనర్జీ తెరపై అలరించింది. డాన్స్‌లతో కూడా అలరించాడు. కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైన ఖుష్బూ చౌదరి అందం, అభినయంతో ఆకట్టుకుంది. గోపరాజు రమణ క్యారెక్టర్ ఓకే అనిపించింది. ఆనంద చక్రపాణి ఈ మధ్యన చేసిని పాత్రల్లో లుక్ పరంగా కొత్తగా ఉన్న పాత్ర చేశారు. సుదర్శన్ అక్కడక్కడా నవ్వించాడు. 'చమ్మక్' చంద్ర కామెడీ తేలిపోయింది. కొంత గ్యాప్ తర్వాత ప్రవీణ్ లక్కరాజు చక్కని బాణీలు అందించారు. ఆర్‌ఆర్ కూడా బావుంది. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ రిచ్‌గా ఉంది. ఎడిటింగ్ ఓకే, నిర్మాతలు ఎక్కడా తగ్గకుండా క్వాలిటీగా సినిమా తీశారు. ఇందులో ప్రేమకథ, తండ్రీ కొడుకుల మధ్య ప్రేమ, భావోద్వేగాలు, ట్విస్ట్స్, కామెడీ.. అన్నీ ఈ చిత్రంలో ఉన్నాయి. దర్శకుడు నటీనటుల ఎంపిక బావుంది. కానీ కొన్ని సన్నివేశాల రాత, తీత విషయంలో అనుభవలేమి కనిపించింది. సినిమాలో రెండు ట్విస్ట్‌లకు మధ్య బోర్ ఫీల్ అవుతున్న సమయంలో తన నటనతో తేజస్ కంచర్ల నిలబెట్టే ప్రయత్నం చేశారు.

